

# యువ జోష్

## యువ సారథి కేటీఆర్‌కు జైకొట్టిన యువత

### సిరిసిల్లలో యువ ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్

- వేలాదిగా తరలివచ్చిన యువతీయువకులు
- ప్రసంగంతో ఉర్రూతలూగించిన రామన్న
- కాంగ్రెస్ తీరుపై వ్యంగ్యాస్త్రాలు
- సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు
- రామన్నవెంటే మేమంటూ యువత మద్దతు

సిరిసిల్ల /సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 27: సిరిసిల్ల జిల్లాకేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శుక్రవారం యువ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు మొదలు కావాల్సిన సభను మధ్యాహ్నం 12:45గంటలకు ప్రారంభించారు. అప్పటికే పట్టణంలోని 39 వార్డుల నుంచి వేలాది మంది యువతీయుకులు కదిలారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు కమిటీ అధ్యక్షుల నాయకత్వంలో తరలివచ్చారు. సుమారు వెయ్యి మంది బైక్‌లకు గులాబీ జెండాలు కట్టుకుని రాగా, మరో రెండు వేల మందికి పైగా ర్యాలీగా తరలివచ్చారు. మంత్రి కేటీఆర్ సభావేదికపైకి చేరుకోగానే ఒక్కసారిగా 'జై కేటీఆర్' 'జైజై రామన్న' 'కాబోయే యూత్ సీఎం రామన్న' అంటూ నినదిస్తూ కేరింతలుకొట్టారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనను గెలిపించాలని, ఎప్పుడు వచ్చామని కాదు, బుల్లెట్ దిగిందా లేదా.. అన్నచందంగా ఓటేయాలని రామన్న కోరగా, యువకులంతా కరతాళ ధ్వనులు చేస్తూ 'రామన్న మా ఓటు నీకేనంటూ' నినదించారు. రేవంత్‌రెడ్డికే గ్యారంటీ లేదని, ఆయన జైలుకు వెళ్లడం గ్యారంటీ అని.. అన్న మాటలకు కేరింతలు కొట్టారు. పదకొండు సార్లు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ ఏమి చేయలేదని, కలలో సైతం ఊహించని విధంగా సిరిసిల్లను తాను అభివృద్ధి చేశానని అమాత్యుడు చెప్పారు. నాటి నేటి ఫొటోలు చూసుకోవాలని సూచించారు. విద్యా, వైద్యం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని, ఇది కళ్లముందు కనిపిస్తున్నదన్నారు. కానీ, బీజేపీ, కాంగ్రెస్ నాయకుల కండ్లకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. మనం చేసిన అభివృద్ధిని చూసి కూడా ఏమి జరుగలేదంటూ విమర్శిస్తున్న ప్రతిపక్షాలపై సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలని పిలుపునివ్వగా, కాంగ్రెస్, బీజేపీకి గట్టిగా బుద్ధి చెబుతామంటూ యువకులు ఒక్కసారిగా సమాధానమిచ్చారు. ఈ 30రోజుల పాటు నా కోసం సైనికుల్లా పని పనిచేయాలని కోరగా, రెండు చేతులు పైకి లేపి 'జై కేటీఆర్' అంటూ నినదించారు. రామన్న మీ వెంటే మేమున్నామంటూ చప్పట్లతో మద్దతు తెలిపారు. సభా వేదికపైనా యువ నాయకులకే ప్రాధాన్యత ఇచ్చారు. యువజన విభాగం పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు సిఖిందర్, రాష్ట్ర కార్యదర్శి సబ్బని హరీశ్‌ను మాట్లాడించారు. ముస్తాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మెంగని మనోహర్ గదను బహూకరించారు. యూత్ విభాగం పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ తల్వార్‌ను ఇచ్చారు. సభా ప్రాంగణంలో యువత ఓట్‌ఫర్ రామన్న అన్న ప్లకార్డులను ప్రదర్శించారు. మధ్యాహ్నం 12.50 ప్రారంభమైన సభ రెండు గంటలకు పైగా సాగినా.. యువతీ యువకులంతా రామన్న ప్రసంగిస్తున్న సేపు కదలకుండా కూర్చుకున్నారు. సభా ప్రాంగణం నిండిపోవడంతో వేదిక బయట ఎండలో యువకులు నిలబడి ప్రసంగాన్ని ఆసక్తితో విన్నారు. ఆయన మాట్లాడినంత సేపు నిల్చున్న వారు నిల్చున్నట్లే ఉండిపోయారు. సభ ముగిసిన తర్వాత రామన్నను కలిసేందుకు యువకులు పోటీపడ్డారు. మరోవైపు సమ్మేళనానికి ముందు మంత్రి కేటీఆర్ తంగళ్లపల్లిలో ప్రచారం చేశారు. ఓటర్ల నుంచి అనూహ్య స్పందన రావడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్
- తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 27: 'మరోసారి పెద్దమనసుతో ఆశీర్వదించండి. మరింత అభివృద్ధి చేస్తా' అని సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సిరిసిల్లలో యువ ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ఆయన, పార్టీశ్రేణుల కోరిక మేరకు ముందుగా తంగళ్లపల్లికి చేరుకున్నారు. మండెపల్లి చౌరస్తాలో పలు దుకాణాల్లో యజమానులకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందించి, ఓట్లు అభ్యర్థించారు. హేర్‌కటింగ్ నిర్వాహకుడు పయ్యావుల లక్ష్మీనర్సు, లాండ్రీషాప్ నిర్వాహకుడు బండి శ్రీనివాస్‌కు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. 'అన్నా మీలాగా ఎవరూ పనిచేయలే. మా ఓట్లన్నీ మీకే అన్నా' అంటూ వారు బదులివ్వడంతో రామన్న సంతోషం వ్యక్తంచేశారు. నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, మరోసారి భారీ మెజార్టీ అందించాలని కోరారు. అంతకుముందు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు.



సిరిసిల్ల రూరల్: సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, బాలరాజుగౌడ్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

## పర్యటన ఇలా..

సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ శుక్రవారం సిరిసిల్లలో పర్యటించారు. ఉదయం 11.45 గంటలకు తంగళ్లపల్లికి చేరుకున్న ఆయన, అక్కడ స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 12.05 గంటలకు మండెపల్లికి చేరుకొని, ఎంపీపీ బండి దేవదాస్‌ను పరామర్శించారు. ఇటీవలే బండి దేవదాస్ సోదరుడు బాల్‌రాజ్‌గౌడ్ మృతి చెందారు. తర్వాత ఇందిరానగర్ సర్పంచ్ నాగరాజుకు పితృవియోగం కలుగగా, ఆయనను పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం 12.44 గంటలకు సిరిసిల్లకు చేరుకొని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై, యువతకు దిశానిర్దేశం చేశారు. దాదాపు రెండు గంటలపాటు ప్రసంగించి, ఉర్రూతలూగించారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు స్థానిక గాంధీచౌక్‌లో నిర్మాణంలో ఉన్న మార్కండేయ ఆలయాన్ని పరిశీలించి పద్మశాలీ సంఘం నాయకులతో ట్లాడారు. తర్వాత క్యాంపు కార్యాలయానికి వెళ్లిన రామన్న, మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు.








రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన యువకులు

వేదికపై నుంచి అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

మంత్రి కేటీఆర్‌కు గదను బహూకరిస్తున్న ముస్తాబాద్ బీఆర్ఎస్ నేత మెంగని మనోహర్, హాజరైన యువకులు







మంత్రి కేటీఆర్‌కు తల్వార్‌ను బహూకరిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్, యువకులు

మంత్రి కేటీఆర్‌కు కేసీఆర్ చిత్రపటాన్ని బహూకరిస్తున్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు



జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న యువకులు



తంగళ్లపల్లిలో మంత్రి కేటీఆర్‌కు కరచాలనం ఇవ్వడానికి పోటీ పడుతున్న పార్టీ నేతలు

## కేటీఆర్ రుణం తీర్చుకోవాలి



రాష్ట్రంలోనే సిరిసిల్లను సమగ్రాభివృద్ధి చేసిన మంత్రి కేటీఆర్ రుణంను తీర్చుకోవాలి. యువకులంతా శక్తిగా ఎదిగి కేటీఆర్‌కు మద్దతు పలుకాలి. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ప్రగల్భాలను ఎండగట్టాలి. సిరిసిల్ల తీర్పు అన్ని రాజకీయ పార్టీలకు చెంపదెబ్బ కావాలి. యువత ఐక్యంగా ఉండి కేటీఆర్ గెలుపుకు పూర్తి సహకారం అందించాలి. ఎడ్యుకేషన్ హబ్‌గా సిరిసిల్లను తీర్చిదిద్దిన మంత్రి రామన్న అదే దిశలో ఉపాధి కల్పన అవకాశాలు కల్పిస్తున్నారు. యువతకు వెన్నంటి ఉంటున్న కేటీఆర్‌కు పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించాలి. సోషల్ మీడియాలో అభివృద్ధిని చాటిచెప్పి రామన్న గెలుపుకు సహకరించాలి.

**- తోట ఆగయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు**

## రామన్నను గెలిపించుకుంటాం



రామన్న అంటేనే సిరిసిల్ల. తెలంగాణలో ఎక్కడికి పోయినా సిరిసిల్ల పేరు చెపితే గౌరవం దక్కుతుంది. సిరిసిల్ల యువకులు ఉద్యమంలో తెలంగాణ సాధనలో పోరాటం చేశారు. తెలంగాణలో కేటీఆర్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. గత ప్రభుత్వాల హయాంలో డిగ్రీ కళాశాల కోసం ఎన్నో ఆందోళనలు చేశాం అయినా డిగ్రీ కాలేజీ రాలేదు. రామన్న హయాంలో ఎవరు అడగకుండానే సిరిసిల్ల ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పడింది. విద్యార్థుల కోసం విద్యాలయాలను తీసుకువచ్చిన కేటీఆర్‌కు ఈ సందర్భంగా పాదాభివందనం. గంభీరావుపేటలోని కేజీ టూ పీజీ విద్యాప్రాంగణం చూడడానికి రెండు కండ్లు చాలవు. ఇంత చేసిన రామన్నను గుండెళ్లో పెట్టుకుంటాం. 18ఏండ్లు నిండిన యువత అంతా ప్రతి ఒక్కరూ 100 ఓట్లు వేయించి రామన్నను గెలిపించుకుంటాం.

**- సబ్బని హరీశ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

## యువకులమంతా వెన్నంటే ఉంటాం



సిరిసిల్లలో ప్రతి విద్యార్థి ఉద్యమంలో కష్టపడ్డ వారే. హైదరాబాద్‌కు వెళ్లినా సిరిసిల్ల పేరు చెపితేనే చాలా గుర్తింపు ఉంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి. యువకులంతా రామన్న వెంటే ఉంటాం. ఒక్కొక్కరూ తమవంతుగా 50ఓట్లు రామన్నకు వేయించాలి. యువకులంతా కలిసికట్టుగా పని చేసి సోషల్ మీడియాలో అభివృద్ధి పనులను గడపగడపకు చాటాలి. యువ సమ్మేళనం ద్వారా యువకులంతా కేటీఆర్‌కు మద్దతుగా ఉన్నామని ప్రకటించారు.

**- షేక్‌సిఖిందర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు**

## ఓటు అడిగే హక్కు రామన్నకే ఉన్నది



అన్ని రంగాల్లో సిరిసిల్లను అగ్రభాగాన నిలిపిన రామన్నకే సిరిసిల్ల గడ్డపై ఓటు అడిగే హక్కు ఉంది. ఎన్నికలు రాగానే కులం, మతం అనే ప్రస్తావన కొంత మంది సన్నాసులు తెస్తున్నారు. దగతంలో సిరిసిల్ల ఎట్లా ఉంది. ఈ రోజు ఎట్లా ఉందో ప్రజలు ఆలోచిస్తున్నారు. రాష్ట్రంలోనే సిరిసిల్ల అభివృద్ధిలో ముందు వరుసలో ఉంది. కేటీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని సభాముఖంగా కోరుకుంటాం. యువత కేటీఆర్ గెలుపు కోసం కష్టపడాలి. తెలంగాణలో ఏ మూల ఉన్నా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అభివృద్ధిని వాట్సాప్ ద్వారా ప్రచారం చేయాలి. అక్కడి బీఆర్ఎస్ అభ్యర్థుల్లో గెలుపునకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రం మొత్తం మీద బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి యువత కంకణబద్ధులు కావాలి.

**- సుంకపాక మనోజ్, బీఆర్ఎస్ యూత్ పట్టణాధ్యక్షుడు**

## భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



కేసీఆర్ పాలనలో మంతి కేటీఆర్ చొరవతో సిరిసిల్లలో రూపురేఖలు మారాయి. ఇరువై ఏండ్లు వెనుకబడ్డ సిరిసిల్లను మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారు. రానున్న రోజుల్లో ఐటీ రంగాన్ని సిరిసిల్లలో నెలకొల్పి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని కోరుతున్నా. యువకులు కేటీఆర్‌కు పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించాలి. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. ఎన్నికల వేళ ప్రతిపక్షాల కుట్రలను సోషల్‌మీడియా వేదికగా తిప్పికొట్టాలి. అభివృద్ధి చేసిన రామన్నకే పట్టం కట్టాలి.

**- జిందం చక్రపాణి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు**